ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 16.12.2025 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ సాయంత్రం ఇథియోపియా రాజధాని అడ్డిస్ అబాబా చేరుకున్నారు. అంతకు ముందు జోర్డాన్ లో మోదీ పర్యటన సందర్భంగా అనేక ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.
2. వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి హామీ Ajeevika Mission (Gramin) Bill 2025ను ప్రభుత్వం ఈరోజు లోక్ సభలో ప్రవేశపెట్టింది.
3. భారత పైలట్స్ సంఘం తమ డ్యూటి వేళల నిబంధనల అమలుకి సంబంధించి దాఖలు చేసిన పిటిషన్ పై ఢిల్లీ హైకోర్టు ఈరోజు పౌర విమానయాన డైరెక్టర్ జనరల్ స్పందన కోరింది.
4. తెలంగాణలో పంచాయత్ ఎన్నికల మూడో విడత రేపు జరుగుతుంది.

**పీఎం – ఇథియోపియా**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ సాయంత్రం ఇథియోపియా రాజధాని అడిస్ అబాబాకు చేరుకున్నారు. ఈ పర్యటనలో ఆయన ఇథియోపియా ప్రధానమంత్రి డాక్టర్ అబియ్ అహ్మద్ అలీతో భారత్ –ఇథియోపియా ద్వైపాక్షిక సంబంధాలలో అన్ని అంశాలపై విస్తృత స్థాయి చర్చలు జరపనున్నారు. ఇథియోపియా ప్రధానమంత్రి అబియ్ అహ్మ అలీ ఇవ్వనున్న విందుకు ప్రధానమంత్రి హాజరవుతారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇథియోపియాకు జరుపుతున్న తొలి పర్యటనలో భాగంగా రేపు ఇథియోపియా పార్లమెంట్ సంయుక్త సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ సాయంత్రం అడిస్ అబాబా చేరుకున్న మోదీకి ఘన స్వాగతం లభించింది. పిల్లలు , మహిళలు సహా భారతీయ ప్రవాసులు ఇథియోపియా ప్రజలు పెద్ద సంఖ్యలో స్వాగతం పలికారు. అడిస్ అబాబా నగరం అంతటా మోదీకి స్వాగతం పలుకుతూ బ్యానర్లు, హోర్డింగ్‌లతో అలంకరించారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత అయిన ఇథియోపియా ప్రధాని అబియ్ అహ్మద్ అలీతో మోదీ ద్వైపాక్షిక ప్రాధాన్యత కలిగిన అన్ని అంశాలపై చర్చలు జరపనున్నారు. 2023లో భారత్ జీ 20 అధ్యక్షత సమయంలో ఆఫ్రికన్ యూనియన్‌ను జీ 20 శాశ్వత

సభ్యదేశంగా చేర్చిన సంగతి శ్రోతలకి తెలుసు. విద్య , నైపుణ్యాభివృద్ధి, సామర్థ్య నిర్మాణం రంగాల్లో భారత్ – ఇథియోపియా మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం ఉంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ముఖ్య భాగస్వాములుగా ఇరు దేశాల మధ్య స్నేహాన్ని బలోపేతం చేయడం , ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించడం ఈ పర్యటన లక్ష్యం. వ్యవసాయం, గనులు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, అంతర్జాతీయ సౌర కూటమి, సైబర్ భద్రత వంటి అంశాలపై ప్రధానమంగా చర్చలు జరుగుతాయి.

అంతకు ముందు , ప్రధానమంత్రి తన జోర్డాన్ పర్యటనలో భాగంగా జోర్డాన్ రాజు కింగ్ అబ్దుల్లాతో విస్తృత స్థాయి చర్చలు జరిపారు. ఇరు దేశాల పారిశ్రామికవేత్తలు పాల్గొన్న ప్రతిష్టాత్మక వ్యాపార సదస్సును కూడా ఉద్దేశించి ప్రసంగించారు. భారత్ –జోర్డాన్ మధ్య తొలి ద్వైపాక్షిక పర్యటన దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాల సందర్భంగా జరిగింది. ఈ పర్యటనలో పలు ఒప్పందాల పై కూడా సంతకాలు చేశారు. ఈ రోజు అమ్మాన్‌లో జరిగిన భారత్ –జోర్డాన్ వ్యాపార సదస్సును మోదీ , జోర్డాన్ రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రధానమంత్రి ... లోతైన నాగరికతా సంబంధాల పునాదిపై భారత్ –జోర్డాన్ మధ్య చైతన్యవంతమైన ఆధునిక భాగస్వామ్యం కొనసాగుతోందన్నారు. వచ్చే ఐదేళ్లలో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 5 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్రతిపాదించారు. ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్, త్వరలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని తెలిపారు. భారత్‌లోని 140 కోట్ల వినియోగదారుల మార్కెట్ , పటిష్టమైన తయారీ రంగం , స్థిరమైన విధానాల నుంచి లాభం పొందేందుకు జోర్డాన్ సంస్థలను భాగస్వాములుగా రావాలని ప్రధాని ఆహ్వానించారు. ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా సంస్కృతి , పునరుత్పాదక ఇంధనం , నీటి నిర్వహణ , డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ , అలాగే పేట్రా–ఎల్లోరా చారిత్రక ప్రదేశాల మధ్య ట్విన్నింగ్ ఒప్పందంతో సహా ఐదు అవగాహన ఒప్పందాలు కుదిరాయి.

NSD

**లోక్‌సభ – బీమా బిల్:**

లోక్‌సభలో సబ్కా బీమా సబ్కీ రక్షా (బీమా చట్టాల సవరణ) బిల్ – 2025 పై చర్చ ప్రారంభమైంది. ఈ బిల్ ద్వారా బీమా చట్టం –1938, లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ చట్టం –1956, ఐఆర్‌డీఏ చట్టం –1999లకు సవరణలు ప్రతిపాదించారు. బిల్లును సభలో ప్రవేశపెడుతూ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఇది మెరుగైన

నియంత్రణ, పర్యవేక్షణ, బీమా మధ్యవర్తుల సేవలు నిరవధికంగా కొనసాగేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. పారదర్శకత పెంచడం , విదేశీ పెట్టుబడులు ( FDI) పెంపు, చట్టం ఆచరణలో సమస్యల సడలింపే ఈ బిల్ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. పీఎం జీవన్ జ్యోతి బీమా యోజన , పీఎం సురక్షా బీమా యోజన , పీఎం జన్ ఆరోగ్య యోజన , కృషి బీమా యోజన వంటి పథకాలు బీమా ఖర్చులు భరించలేని వారి కోసం తీసుకొచ్చామని తెలిపారు. తక్కువ ప్రీమియంతో బీమాను అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. దేశ ప్రజల అవసరాలను తీర్చేలా ప్రభుత్వ రంగ బీమా సంస్థలను బలోపేతం చేశామని మంత్రి తెలిపారు. చర్చ కొనసాగుతోంది.

(ఎస్/బి – నిర్మలా సీతారామన్)

NSD

LS BIMA BILL:

కేంద్ర ప్రభుత్వం ఈ రోజు లోక్‌సభలో **వికసిత్ భారత్ – రోజ్‌గార్ అజీవిక మిషన్ (గ్రామీణ) బిల్ –2025**ను ప్రవేశపెట్టింది. ఇరవై ఏళ్ల క్రితం అమల్లోకి వచ్చిన **మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం – 2005 స్థానంలో ఈ కొత్త చట్టాన్ని అమల్లోకి తెస్తారు. వికసిత్ భారత్ @2047** అనే జాతీయ దృష్టికోణానికి అనుగుణంగా గ్రామీణ అభివృద్ధికి ఒక కొత్త రూపకల్పనను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ఈ బిల్లు రూపొందించారు. ఈ చట్టం కింద , నైపుణ్యం అవసరం లేని మానవశ్రమ చేయడానికి ముందుకు వచ్చే ప్రతి గ్రామీణ కుటుంబానికి, ప్రతి ఆర్థిక సంవత్సరంలో **125 రోజుల వేతన ఉపాధికి చట్టబద్ధ హామీ** ఇవ్వనున్నారు. ఈ మిషన్ ద్వారా సాధికారత , వృద్ధి, సమన్వయం, సంపూర్ణత సాధించి సంపన్నమైన , స్థిరమైన గ్రామీణ భారతాన్ని నిర్మించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. బిల్లును ప్రవేశపెడుతూ గ్రామీణాభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ , కొత్త బిల్ ద్వారా ఉపాధి హామీ రోజులను 100 రోజుల నుంచి **125 రోజులకు పెంచాలని** ప్రభుత్వం ప్రతిపాదించిందని చెప్పారు. ఈ బిల్ గ్రామాల సమగ్ర అభివృద్ధికి దోహదపడటంతో పాటు, స్వయం సమృద్ధి గల, అభివృద్ధి చెందిన గ్రామీణ ప్రాంతాల నిర్మాణానికి ఉపయోగపడుతుందని మంత్రి స్పష్టం చేశారు.

NSD

**లోక్‌సభ – వామపక్ష తీవ్రవాదం:**

2014–15 నుంచి వామపక్ష తీవ్రవాద ప్రభావిత రాష్ట్రాలకు భద్రతా బలగాల శిక్షణ , ఆపరేషన్ ఖర్చుల కోసం రూ.3,500 కోట్లకు పైగా విడుదల చేసినట్టు కేంద్రం తెలిపింది. లోక్‌సభలో హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఈ వివరాలు వెల్లడించారు. 2010తో పోలిస్తే వామపక్ష తీవ్రవాద హింసాత్మక ఘటనలు 89 శాతం తగ్గాయని తెలిపారు. గత దశాబ్దంలో ఎక్కువ భద్రత కలిగిన 656 ఫోర్టిఫైడ్ పోలీస్ స్టేషన్లు నిర్మించామని, గత ఆరు సంవత్సరాల్లో 377 కొత్త భద్రతా శిబిరాలు ఏర్పాటు చేసినట్టు చెప్పారు.

NSD

**ఢిల్లీ హైకోర్టు – డీజీసీఏ:**

ఫ్లైట్ డ్యూటీ టైమ్ నిబంధనల అమలుపై భారత pilots గిల్డ్ దాఖలు చేసిన పిటిషన్ పై పౌర స్పందన కోరుతూ ఢిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌లో , ఈ సంవత్సరం ప్రారంభంలో కోర్టు ఆమోదించిన కొత్త విమాన విధి సమయ పరిమితి (ఫ్లైట్ డ్యూటీ టైమ్ లిమిటేషన్) నిబంధనలను పూర్తిగా అమలు చేయలేదని ఆరోపిస్తూ సంబంధిత అధికారులపై కోర్టు ధిక్కార చర్యలు తీసుకోవాలని కోరారు. సివిల్ ఏవియేషన్ రిక్వైర్మెంట్ ( CAR) 2024 ఫ్రేమ్‌వర్క్‌ను ఉల్లంఘిస్తూ , పైలట్ అలసట నిర్వహణ నిబంధనల్లో ఎయిర్‌లైన్స్‌కు గడువు పొడిగింపులు సడలింపులు ఇచ్చారని పిటిషన్‌లో ఆరోపించారు. భారతీయ పైలట్ల గిల్డ్ దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌పై న్యాయమూర్తి అమిత్ శర్మ DGCAకి నోటీసు జారీ చేసి, స్పందన దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ కేసును తదుపరి విచారణ కోసం ఏప్రిల్ 17న జాబితా చేసింది.

NSD

**ఆఫ్ఘన్ శరణార్థుల బహిష్కరణ:**

ఒకే రోజులో 3,000 మందికి పైగా ఆఫ్ఘన్ శరణార్థులను ఇరాన్ , పాకిస్తాన్ దేశాలు బలవంతంగా తిరిగి పంపినట్టు తాలిబాన్ తెలిపింది. యునైటెడ్ నేషన్స్ సంస్థలు ఈ చర్యలపై ఆందోళన వ్యక్తం చేస్తూ , అంతర్జాతీయ నిబంధనలు పాటించాలని కోరాయి.

NSD

REV PM ETHIOPIA:

Prime Minister Narendra Modi reached Addis Ababa, capital of Ethiopia this evening for two day visit to the nation. He will be holding wide-ranging discussions with Prime Minister Dr. Abiy Ahmed Ali on all aspects of India - Ethiopia bilateral ties. Prime Minister is expected to attend the community dinner Hosted by the Prime Minister of Ethiopia Abiy Ahmed Ali. This is Prime Minister Narendra Modi's first visit to Ethiopia where he will also address a joint session of the Ethiopian Parliament tomorrow. Prime Minister Narendra Modi was given a rousing welcome here in Addis Ababa the capital of Ethiopia this evening. hundreds of representatives of Indian diaspora including children women and Ethiopian people as well gathered to get a glimpse of prime minister Narendra Modi. (NAT of Modi Modi music send by me in videos if possible )

Addis Ababa, the capital and largest city of Ethiopia, was decked up with numerous hoardings and welcome posters. PM Modi is scheduled to hold talks with Ethiopian Prime Minister Abiy Ahmed Ali, a Nobel Peace Prize laureate on entire gamut of issues of bilateral Importance in Addis Ababa, which is also the headquarters of the African Union. In 2023, during India's G20 Presidency, the African Union was admitted as a permanent member of the G20. India and Ethiopia share a long history of partnership in the sector of education, skilling, and capacity building. This Visit reaffirms the shared commitment of both countries, as partners in the Global South, to strengthening friendship and expanding bilateral cooperation. Agriculture, mining, digital public infrastructure, Solar Alliance and cyber security are expected to be among the key areas on the agenda for discussions between the Indian side and the Ethiopian leadership.

LS BIMA BILL:

Lok Sabha has taken up the The Sabka Bima Sabki Raksha (Amendment of Insurance Laws) Bill 2025 for consideration and passing. The Bill seeks to amend the Insurance Act 1938, the Life Insurance Corporation Act, 1956 and the Insurance Regulatory and Development Authority Act, 1999. Moving the Bill in the House, Finance Minister Nirmala Sitharaman said the Bill provides for better regulatory oversight, ease of compliance, and uninterrupted services by insurance intermediaries. She added that this Bill aims at bringing transparency, increase in FDI, and easing compliance related issues. The Finance Minister highlighted that government has come up with several flagship programmes, like PM Jeevan Jyoti Bima Yojana, PM Suraksha Bima Yojana, PM Jan Arogya Yojana, and Krishi Bima Yojana, aimed at the poorest sections who cannot afford insurance. She added that insurance was made accessible for all by keeping the premium less. Ms Sitharaman stated that government has also ensured that the public

sector insurance companies can meet the insurance requirements of the people of the country. (S/B NIRMALA SITHARAMAN)

The discussion is underway.

**FINAL NEW LS-ROZGAR AND AJEEVIKA MISSION**

The Government today introduced the Viksit Bharat - Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin) Bill 2025 was introduced in the Lok Sabha. The legislation will replace the twenty-year-old Mahatma Gandhi National Rural Employment Guarantee Act, 2005 (MGNREGA). The Bill seeks to establish a rural development framework aligned with the national vision of Viksit Bharat @2047. Under the legislation a statutory guarantee of one hundred and twenty-five days of wage employment will be provided in every financial year to every rural household whose adult members volunteer to undertake unskilled manual work. It will also promote empowerment, growth, convergence and saturation for a prosperous and resilient rural Bharat. All works undertaken under this Bill will be aggregated into the Viksit Bharat National Rural Infrastructure Stack, creating a unified national framework for rural public works. The thematic priority will be accorded to water security through water-related works, core rural infrastructure, livelihood-related infrastructure, and special works aimed at mitigating the impact of extreme weather events and disaster preparedness. This approach will ensure the creation of productive, durable, resilient and transformative rural assets across the country.

Introducing the Bill, Rural Development Minister Shivraj Singh Chouhan said, the government is working towards realising Mahatma Gandhi's vision and establishing the Ram Rajya that Bapu had envisioned. He said, under the leadership of Prime Minister Narendra Modi, several welfare schemes are being implemented for the upliftment of the poor. He said, during the UPA government, an amount of two lakh 13 thousand crore rupees was spent on the Mahatma Gandhi National Rural Employment Guarantee Act (MGNREGA), while the Modi government has spent over eight lakh 53 thousand crore rupees on the scheme and has made sustained efforts to further strengthen it.

**(Byte - Shivraj Singh Chouhan)**

Mr Chouhan said through this new bill, the government has proposed to increase the guaranteed days of employment from hundred days to 125 days. He said, a provision of more than one lakh 51 thousand crore rupees has been made under this bill. The Minister emphasized that the bill will ensure comprehensive development of villages and help in building self-reliant and developed rural areas.

**(Byte - Shivraj Singh Chouhan)**

**The Bill also has provisions to facilitate availability of farm labour during peak agricultural seasons. Under the Bill, wage rates will be notified by the Central Government and until such notification, the existing MGNREGA wage rates will continue to apply. It also provides for unemployment allowance if employment is not provided within 15 days, at prescribed rates, to be paid by the State Governments.**

During the introduction of the Bill, Various members of the opposition parties including Congress, DMK and TMC opposed the introduction of the bill. The opposition members also trooped into the well and raised slogans demanding withdrawal of the Bill. Due to the ruckus, the Speaker had adjourned the House till 2:00 PM.

HC-DGCA:

The Delhi High Court today sought response of the Directorate General of Civil Aviation on a plea by the Indian Pilots Guild. The plea is seeking contempt action against authorities for allegedly not fully implementing the new flight duty time limitation norms approved by the court earlier this year. It alleged that airlines were granted extensions and relations in pilot fatigue management rules in violation of the Civil Aviation Requirement (CAR) 2024 framework. Justice Amit Sharma issued notice to the Directorate General of Civil Aviation (DGCA) on Indian Pilots Guild's contempt petition and asked it to file a response. The court listed the matter for further hearing on April 17.

AFGHAN REFUGEE-DEPORTATION:

Over three thousand Afghan refugees have been forcibly repatriated from Iran and Pakistan in a single day. Taliban Deputy Spokesperson Mullah Hamdullah Fitrat stated this while sharing the High Commission for Addressing Migrants’ Issues report on social media platform. He revealed that 577 families, comprising 3,005 individuals, returned to Afghanistan yesterday. Taliban Deputy Spokesperson stated that over five thousand five hundred Afghan refugees were forcibly deported from Iran and Pakistan on Sunday. He said, 967 families, comprising 5,423 individuals, were taken to their respective areas, while 792 families were provided humanitarian assistance. Furthermore, telecommunication firms provided 479 SIM cards to refugees who recently returned to Afghanistan. Earlier in November, the United Nations High Commissioner for Refugees (UNHCR) revealed that Pakistan has detained a record number of Afghan migrants in 2025, with the highest number of arrests reported in Balochistan and Punjab provinces. Several humanitarian organisations have urged Pakistan to ensure that any returns are voluntary and in accordance with international obligations. They warned that mass expulsions cause instability along the Afghanistan border, where newly returned families often lack housing, employment and basic services.